

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

18 డిసెంబర్ 2025 పేజీలు : 08 గురువారం


## అంగన్వాడీ కార్యకర్తల
# సేవలు అమూల్యం



- పోషణ్ ట్రాకర్ యాప్‌లో డైలీ యాక్టివిటీస్ అప్‌డేట్ చేసేందుకై అంగన్వాడీ కార్యకర్తలకు 5+ స్మార్ట్‌ఫోను
- అంగన్వాడీల కష్టాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల ఉద్యోగ విరమణ తరువాత రూ.1 లక్ష రిటైర్మెంట్ బెన్ఫిట్ కల్పిచాం
- కోవూరులో 5+ స్మార్ట్ ఫోన్ల పంపిణి సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

అంగన్వాడీ కార్యకర్తలంటే స్టేటస్‌పరంగా చిన్న ఉద్యోగమే అయినా.. చాలా బరువు బాధ్యతలు ఉన్న ఉద్యోగమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో నాలుగు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలకు 5+ స్మార్ట్ ఫోన్లు అందచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. బిడ్డ పుట్టక ముందు గర్భిణీలకు ఆరోగ్యంపై అవగాహన పౌష్టికాహార పంపిణీతో పాటు కాన్పు అయ్యాక.. బాలింతలకు సూచనలు సలహాలు ఇస్తూ, బుడి బుడి నడకల చిన్నారులకు అక్షరాభ్యాసం చేసే అంగన్వాడీ కార్యకర్తలకు ఆమె అభినందనలు తెలిపారు. అంగన్వాడీలంటే తనకెంతో గౌరవమని, అందుకే గత వైసిపి పాలనలో అంగన్వాడీ కార్యకర్తలపై పెట్టిన ఎత్తివేయమని అసెంబ్లీలో గళం విప్పానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్వాడీల కష్టాన్ని గుర్తించి మానవత్వంతో స్పందించార న్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత 1 లక్ష రూపాయలు, ఆయాలు 60 వేలు ప్రయోజనం పొందేలా గ్రాట్యుటీ చెల్లింపునకు ఉత్తర్వులిచ్చారన్నారు. అంగన్‌వాడి కార్యకర్తల పక్షాన ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలన్ని ఇప్పుడు అన్‌లైన్‌లో జరుగుతున్న నేపథ్యంలో

-మిగతా 2లో

## రైల్వేలో లగేజ్‌పై ఉన్న
# పరిమితులు ఏంటి ?



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

రైల్వేలలో ప్రయాణికులు తమ వెంట తెచ్చే లగేజ్‌లపై పరిమితులు ఉన్నాయా ? అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. రైల్వే స్టేషన్లలో స్కానింగ్ కోసం తీసుకునే చర్యలపై ఆరా తీశారు. అనుమతించదగిన లగేజీని పెంచడానికి/తగ్గించడానికి ఏదైనా ప్రతిపాదన ఉందా.. అని వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం, ప్రయాణీకుడు తనతో పాటు కంపార్ట్‌మెంట్ల లోపల సామాను తీసుకెళ్లడానికి తరగతి వారీగా గరిష్ట పరిమితిని నిర్దేశించారన్నారు. ప్రయాణీకులు ఉచిత భత్యం కంటే ఎక్కువ సామానును బుక్ చేసుకుని, గరిష్ట పరిమితి వరకు కంపార్ట్‌మెంట్‌లో తీసుకెళ్లడానికి అనుమతి ఉందన్నారు. లగేజీ రేటుకు

-మిగతా 2లో

## టీడీపీ జిల్లా అధ్యక్షులుగా..
# బీద రవిచంద్ర హ్యాట్రిక్

### పండుగ జరుపుకుంటున్న అభిమానులు



**కావలి, మేజర్‌న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ముచ్చటగా మూడోసారి నియమితులయ్యారు. అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ పక్కా సమాచారం కావడంతో జిల్లావ్యాప్తంగా అభిమానులు బాణసంచా కాల్చి.. సంబరాలు చేసుకుంటున్నారు. కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ జిల్లా, పార్లమెంటు సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర, ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు నేతృత్వంలో బీద అభిమానులు కావలి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకించి కావలి నియోజకవర్గంలో ఇటీవల రాజకీయ పరిణామాల్లో ఎమ్మెల్యే కావ్య-ఎమ్మెల్సీ బీద మధ్య విభేదాలు చిలికి చిలికి గాలివానగా తారాస్థాయికి చేరుకోగా, బీదకే జిల్లా అధ్యక్ష

-మిగతా 2లో



05 పేజీలో

## నేడు కౌన్సిల్ సర్వసభ్య
# అత్యవసర సమావేశం



వివరాలు 5లో

## నాణ్యత ప్రమాణాలతో రహదారి
# పనులు పూర్తి

- మాధవయ్యపాలెం పీఆర్ రోడ్డు నుండి పంగిలి వరకు నిర్మాణం పూర్తి
- బ్యాలెన్స్ వర్క్ మరోవారం రోజుల్లో పూర్తి

### చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేత

వివరాలు 2లో



## చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

# తోపుడు బండ్లు అందజేత

- విపిఆర్ ఫౌండేషన్ ద్వారా తోపుడు బండ్లు అందజేసి నిరుపేదలకు స్వయం ఉపాధి కల్పన
- చిన్న పెట్టుబడితో జీవనోపాధి పొందే చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు గొప్ప అవకాశం
- ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు కృతజ్ఞతలు తెలిపిన తోపుడు బండ్ల లబ్దిదారులు



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : పండ్లు, కూరగాయలు లాంటి చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం సాగించే నిరు పేదలు తోపుడు బండ్లతో స్వయం ఉపాధి పొందవచ్చని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్‌లోని విపిఆర్ నివాసంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె 5 మంది చిరు వ్యాపారస్థులకు ఆమె తోపుడు బండ్ల పంపిణీ చేశారు. కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు, బుచ్చి, కోవూరు మండలాలలో ఒక్కొక్కరికి ఇందుకూరు పేట మండలం ముదివర్తిలో ఇద్దరు లబ్దిదారులకు కలిపి మొత్తం 5 మందికి ఆమె తోపుడు బండ్లు అందచేశారు. నిరు పేదలు వాళ్ళ కాళ్ళ మీద వాళ్లు నిలబడేలా స్వయం ఉపాధి కల్పించడం కోసమే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో తోపుడు బండ్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎవరి దగ్గరో పని చేసే అవసరం లేకుండా చిన్న పెట్టుబడితో ఆత్మాభిమానంతో బతికేందుకు ఇదొక గొప్ప అవకాశమన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న ఈ చిరు సహాయం తోపుడు బండ్లు అందుకున్న నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం తోపుడు బండ్లు అందుకున్న చిరు వ్యాపారులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర మీవీజు డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ మాజీ చైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, బుచ్చి పట్టణ కౌన్సిలర్ లక్ష్మీకాంతమ్మ, టిడిపి సీనియర్ నాయకులు జెట్టి మదన్ కుమార్ రెడ్డి, కరకట్ట మల్లికార్జున, బత్తల రమేష్, బండి కిరణ్ పాల్గొన్నారు.

## రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్‌కు రోడ్ కనెక్టివిటీని బలోపేతం చేయండి

- రెండు అదనపు కనెక్టివిటీ మార్గాలను మంజూరు చేయండి
- ప్రధాన జాతీయ రహదారి - 16 నుంచి పోర్ట్‌కు కనెక్టివిటీ పెంచండి
- కావలి వైపు నుండి ఎన్‌హెచ్-167 బీజీ వరకు పోర్టు రోడ్‌ను అనుసంధానం చేయండి
- ప్రకాశం జిల్లా ఒంగోలు వైపు నుండి ఎన్‌హెచ్-167 బీజీ వరకు..
- ఎన్‌హెచ్-16 నుండి రామాయపట్నం పోర్టు వరకు రహదారి విస్తరణ చేయండి
- కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వినతి



నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ : ఎంతో కీలకమైన రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి కోరుతూ రెండు ప్రధాన కనెక్టివిటీ మార్గాలను అభివృద్ధి చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి కనెక్టివిటీ పెంచడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో వాణిజ్యం, ఆర్థిక వృద్ధిని గణనీయంగా పెంచే కీలకమైన సముద్ర ద్వారం అయిన రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు రోడ్డు కనెక్టివిటీని బలోపేతం చేయాలని వినతి చేశారు. రూట్-1లో భాగంగా రామాయపట్నం పోర్టు నుంచి ఎన్‌హెచ్-16 వరకు, అక్కడి నుంచి ఎన్‌హెచ్-167జీ వరకు పొడిగింపుగా మొత్తం 24 కి.మీ. పొడవు రహదారి అభివృద్ధి చేయాలన్నారు. దీని ద్వారా దక్షిణ, పశ్చిమ ప్రాంతాల నుంచి సరకు రవాణాకు ప్రత్యక్ష కనెక్షన్ ఏర్పడుతుందని చెప్పారు. ఎన్‌హెచ్-167బీ నుండి పోర్ట్ కార్గో ట్రాఫిక్‌ను నిర్దేశించడం వలన ఎన్‌హెచ్-16లో రద్దీ తగ్గుతుందని, గ్రామీణ, ఎండీఆర్ రోడ్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. రూట్-2లో భాగంగా ఒంగోలు వైపు నుండి ఎన్‌హెచ్-167 బీ వరకు, ఎన్‌హెచ్-16 నుండి రామాయపట్నం పోర్టు వరకు 15 కి.మీ.ల పొడవుతో మరో రహదారి ఏర్పాటు చేయాలన్నారు. ఉత్తర, పశ్చిమ లోతట్టు ప్రాంతాల సరుకు రవాణాకు ఇది కీలకమని చెప్పారు. రాబోయే పారిశ్రామిక సమూహాలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఎన్‌హెచ్-16తో పాటు, కొత్తగా అభివృద్ధి చేయబడిన ఎన్‌హెచ్-167బీ, ఎన్‌హెచ్-167 బీజీ రామాయపట్నం పోర్టుకు ప్రధాన ఫీడర్ హైవేలుగా పని చేస్తాయని చెప్పారు. ప్రకాశం, కడప, నంద్యాల, కర్నూలు, తెలంగాణ జిల్లాల నుంచి సరకు రవాణాకు ఇది అనుకూలమని వివరించారు. ఈ కొత్త కారిడార్ల ద్వారా కార్గో పెరుగుదల అంచనా వేయబడినందున, భవిష్యత్తులో వాల్యూమ్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్‌హెచ్-16కి బహుళ-దిశాత్మక కనెక్టివిటీ చాలా కీలకం అవుతుందనీ, అలాగే చీమకుర్తి నుండి ఎక్సోటిక్ గెలాక్సీ గ్రానైట్ ఎగుమతులు చేయవచ్చన్నారు. ఈ గ్రానైట్ ప్రపంచవ్యాప్తంగా ఖా, యూరప్, మిడిల్ ఈస్ట్, తూర్పు ఆసియాకు ఎగుమతి చేయబడుతోందన్నారు. ప్రస్తుతం, గ్రానైట్ బ్లాక్‌లు, ప్రాసెస్ చేయబడిన స్లాబ్‌లను ఇతర ఓడరేవులకు తీసుకెళ్లేందుకు చాలా దూరం ప్రయాణం చేయాల్సి రావడంతో ఖర్చు పెరుగుతోందని చెప్పారు. అదే రామాయపట్నం పోర్టుకు ప్రత్యక్ష, తక్కువ కనెక్టివిటీని ఏర్పాటు చేయడం వల్ల ఎగుమతిదారులకు రవాణా ఖర్చును, షిప్‌మెంట్‌ల కోసం టర్నరౌండ్ సమయాన్ని తగ్గించవచ్చని, విదేశీ మారక ద్రవ్య ఆదాయాన్ని పెంచవచ్చని తెలిపారు. భవిష్యత్ దృష్ట్యా ట్రాఫిక్ కోసం బహుళ-దిశాత్మక కనెక్టివిటీ అవసరమని, ఎన్‌హెచ్-167బీ, ఎన్‌హెచ్-167బీజీ ఫీడర్ ప్రవాహాన్ని పూర్తి చేస్తుందనీ, పోర్ట్ స్కేల్స్‌గా రద్దీని నివారించడంతోపాటు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి, లాజిస్టిక్ పార్కులు, సెజ్‌లు, గిడ్డంగుల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో పోర్ట్ నుండి జాతీయ రహదారి 16కి రెండు అదనపు ప్రత్యక్ష కనెక్టివిటీ మార్గాలను మంజూరు చేయాలని, ఒకటి కావలి వైపు నుండి, మరొకటి ఒంగోలు వైపు నుండి ఎన్‌హెచ్ఏఐ వివరణాత్మక అమరిక, సాధ్యాసాధ్య అధ్యయనాన్ని చేపట్టి పోర్ట్ కనెక్టివిటీ భారతమాల పరియోజనలో చేర్చడాన్ని పరిగణించాలని వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి అదనపు కనెక్టివిటీ మార్గాల ఏర్పాటుపై పరిశీలించి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

## టీడీపీ జిల్లా అధ్యక్షులుగా బీద రవిచంద్ర హ్యాట్రిక్

(మొదటి పేజీ తరువాయి)

పదవి ప్రకటించడం ఆసక్తిని రేపుతోంది. మాలేపాటి-ఎమ్మెల్యే కావ్య మధ్య మొదలైన విభేదాలు సుబ్బానాయుడు మరణం సాక్షిగా ఘర్షణాత్మక రూపు దాల్చడం, వర్గాలుగా చీలిపోవడం, అధిష్టానం జోక్యం వరకు వెళ్లడం జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎమ్మెల్యే కావ్య దూకుడుకు అడ్డుకట్ట వేసే లక్ష్యంగా ఎమ్మెల్సీ రవిచంద్రను అధ్యక్ష పదవిలోకి తీసుకొచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న బీద అభిమానులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా, తమకు పార్టీలో నిజమైన స్వాతంత్రం రాబోతోందటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా దగదర్తి మండలంలో హైదరాబాదులో జరిగిన ఒక కేసు విషయమై మాలేపాటి రవీందర్ నాయుడుపై కేసు బనాయించడంపై అధిష్టానం కొంత సమాచారాన్ని తెప్పించుకున్నట్లు కూడా సమాచారం. రానున్న రోజుల్లో కావలి పగ్గాలు బీద సోదరులకు ఇవ్వనున్నట్లు అధిష్టానం ఆలోచిస్తుందని మేధావులు పార్టీ వర్గాలు తెలపడం విశేషం. ఏదిఏమైనప్పటికీ కావలి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు మారనున్నాయి.

## రైల్వేలో లగేజ్‌పై ఉన్న పరిమితులు ఏంటి ?

(మొదటి పేజీ తరువాయి)

1.5 రెట్లు ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందని, 100 సెం.మీ×60 సెం.మీ.× 25 సెం.మీ. (పొడవు×వెడల్పు×ఎత్తు) బయటి కొలతలు కలిగిన ట్రంక్‌లు, సూట్‌కేసులు మరియు పెట్టెలను ప్రయాణీకుల కంపార్ట్‌మెంట్‌లో వ్యక్తిగత సామానుగా తీసుకెళ్లడానికి అనుమతి ఉందన్నారు. ట్రంక్‌లు, సూట్‌కేసులు, పెట్టెలు ఏదైనా కొలతలకు మించి ఉంటే, వాటిని ప్రయాణీకుల కంపార్ట్‌మెంట్‌లో కాకుండా బ్రేక్‌వాన్ /పార్సెల్ వ్యాన్‌లలో బుక్ చేసుకుని తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. వ్యాపార వస్తువులను బుకింగ్ చేయడానికి, కంపార్ట్‌మెంట్‌లో తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వేలలో నేరాల నివారణ, గుర్తింపు, నమోదు, దర్యాప్తు, శాంతిభద్రతలను నిర్వహించడం వంటి బాధ్యతలను కలిగి ఉంటాయని, అవి ప్రభుత్వ రైల్వే పోలీస్ /జిల్లా పోలీస్ వంటి చట్ట అమలు సంస్థల ద్వారా నిర్వహిస్తాయన్నారు. అయితే, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రయాణీకుల ప్రాంతం, ప్రయాణీకులకు మెరుగైన రక్షణ, భద్రతను అందించడానికి, దానికి సంబంధించిన విషయాలకు జీఆర్పీ/జిల్లా పోలీసుల ప్రయత్నాలకు మద్దతు ఇస్తుందనీ తెలిపారు. హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ సహాయంతో ఆర్‌పీఎఫ్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, లోహ, నిషేధిత వస్తువులను గుర్తించడానికి వీలుగా స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (ఐఖీవీణ)లను ఏర్పాటు చేస్తారన్నారు. సీసీటీవీ కెమెరాల ద్వారా ప్రయాణికుల కదలికలను నిశితంగా పరిశీలిస్తున్నారనీ, అసాధారణ సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రభుత్వ రైల్వే పోలీసులు, స్థానిక పోలీసులతో తనిఖీలు చేస్తారని చెప్పారు. నిషేధిత వస్తువులను తీసుకెళ్లకూడదని ప్రయాణీకులకు అవగాహన కల్పించడానికి, గమనంలో లేని ఏదైనా లగేజీని ఆర్పీఎఫ్/జీఆర్పీకి నివేదించడానికి పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, విజువల్ డిస్ప్లే ద్వారా ప్రకటనలు చేయబడతాయని తెలిపారు.

## అంగన్వాడీ కార్యకర్తల సేవలు అమూల్యం

(మొదటి పేజీ తరువాయి)



ఇన్నాళ్లు పాత 2+, 3+ మొబైల్స్‌తో పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా డైలీ యాక్టివిటీస్ అప్‌డేట్ చేస్తూ అంగన్వాడీ కార్యకర్తలు పడుతున్న అవస్థలు గుర్తించి ప్రతి అంగన్వాడీ కార్యకర్తకు సామ్‌సంగ్ 5+ స్మార్ట్ ఫోన్స్ అందజేస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కోవూరు మండలం 86, విడవలూరు మండలం 75, కొడవలూరు మండలం 81, బుచ్చిరెడ్డిపాళెం మండలానికి 78.. నాలుగు మండలాలకు సంబంధిన అంగన్వాడీలకు మొత్తం 320 సామ్‌సంగ్ 5+ స్మార్ట్ ఫోన్స్ అందజేశారు. గ్రామాలలో గడప గడపకు వెళ్లి సేవలందించే అంగన్వాడీ కార్యకర్తలు కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి చదువురాని గ్రామీణులకు వివరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హెనా సుజన్, సీడీపీఓ శారద, తహసీల్దార్ సుబ్బయ్య, ఎంపీడీఓ శ్రీహరి రెడ్డి, పెన్నా డెల్టా చైర్మెన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, కోవూరు, వేగూరు గ్రామ సర్పంచ్లు యాకసిరి విజయమ్మ, కరేటి అమరావతి, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా రాత్రి వేళల్లో ప్రత్యేక తనిఖీలు





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాత్రి వేళల్లో నేరాల నివారణ, ప్రజల్లో భద్రతా భావం పెంపొందించడానికి జిల్లా వ్యాప్తంగా బుధవారం రాత్రి ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన నెల్లూరు పోలీసులు. ఈ సందర్భంగా ఆయా పరిధిలోని పోలీసు అధికారులు రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, మార్కెట్ ఏరియాలు, చీకటి ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. అదేవిధంగా కీలక జంక్షన్ల వద్ద అకస్మికంగా తనిఖీలు చేసి అనుమానాస్పద ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ట్రావెలర్ వాహనాలపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనం నడిపిన డ్రైవర్ల పై ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేశారు. అంతేకాకుండా బార్లు, రెస్టారెంట్లు మూసిన తర్వాత బయటకు వస్తున్న వ్యక్తులపై ప్రత్యేక తనిఖీలు చేస్తూ అవసరమైతే లాఠీ జులిపిస్తూ గస్తీ చేసి రాత్రి వేళల్లో ప్రజలకు భయంలేని వాతావరణం సృష్టించడం, ప్రజలు రాత్రి వేళల్లో సురక్షితంగా ప్రయాణించేలా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టారు. నేరాలను అరికట్టడమే కాకుండా ముందే నివారించడం లక్ష్యంగా గుర్తింపు లేని వ్యక్తులు (స్ట్రేంజర్స్) అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరణ చేసి సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉన్నవారిపై విచారణ చేసి అవసరమైతే చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. అంతేకాకుండా రాత్రిపూట యువత గుంపులు గుమికూడే ప్రాంతాల్లో పోలీసుల ప్రత్యేక మొబైల్ పహారా, రౌడీ ఎలిమెంట్లు, ఈవ్ టీజింగ్, గ్యాంగ్ పోకడలను అరికట్టడమే లక్ష్యంగా ఈ యొక్క ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ చేసి, ఓపెన్ డ్రింకింగ్ 15 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 18 కేసులు, ఈ చలానా కేసులు 106 నమోదైన రూ.66,681/-ఫైన్ విధించినట్లు వారు తెలియజేశారు.

# ఆలయ భూముల్లో అక్రమ అమ్మకాలపై ధర్మకర్త సస్పెన్షన్



## ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని ఈపూరు గ్రామానికి చెందిన విరూపాక్షేశ్వర స్వామి ఆలయ భూములకు సంబంధించి ఏడు ఎకరాలు అక్రమంగా అమ్మకాలు చేశారని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రికార్డులు పరిశీలించిన నేపథ్యంలో ఆలయ వంశపారపర్య ధర్మకర్త దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని ప్రభుత్వం గుర్తించి ఆయన ఆ పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి బుధవారం తెలిపారు. విచారణ జరిగే సందర్భంలో ప్రజాప్రయోజనాలు పరిగణలోకి తీసుకుంటూ ఈ ఉత్తర్వులను అమలు చేయాలని గుంటూరు, నెల్లూరు జిల్లాల దేవదాయ శాఖ ఉన్నతాధికారులకు ఉత్తర్వులు వచ్చినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్కొన్నారు.

పరిశ్రమలకు ఈ భూములు విక్రయం చేశారని అభియోగం ఉన్నట్లు పేర్కొన్నారు. సస్పెన్షన్ విషయం అన్ని గ్రామాల్లో చర్చనీయాంసంగా మారింది.

# ఘనంగా పెన్షనర్స్ డే



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాల్ రీడింగ్ రూమ్‌లో అంతర్జాతీయ పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎంహెచ్‌ఓ సుజాత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. ముందుగా అందరికి అంతర్జాతీయ పింఛన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ పెన్షనర్స్ డే డిసెంబర్ 17వ తేదీన జరుపుకుంటారన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో పదవీ విరమణ పొందిన వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యదర్శి కే.శ్రీనివాసులు మాట్లాడుతూ.. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీబీ అధికారి ఖాదర్ వల్లి, గౌరవ అధ్యక్షులు కేఈసీ విద్యాసాగర్, గౌరవ సలహాదారు ఎస్.డి మున్వర్ సుల్తానా, గౌరవ లీగల్ సలహాదారు వి.శేషగిరి బాబు, అధ్యక్షులు ఒ.వీర ప్రతాప్, సెక్రెటరి కె.శ్రీనివాసులు, కోశాధికారి డి.నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# తూనికల, కొలతల శాఖాధికారుల దాడులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణాల్లో పలు వ్యాపార సముదాయ దుకాణాలపై బుధవారం కావలి తూనికల, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ షేక్ మొహిసిన్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కిరాణా, హార్డ్‌వేర్, ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఆయా దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపట్టడం, వస్తువుల ప్యాకెట్లపై చిరునామా, తయారీ తేదీ, కన్దవ ర్ కేర్ నెంబర్, క్వాంటిటీ ముంద్రించకపోవడాన్ని గుర్తించారు. నియమనిబంధనలు పాటించని ఎనిమిది ద కాణాలపై కేసులు నమోదు చేసి రూ.45 వేలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. కాగా అధికారుల రాకను గుర్తించిన వ్యాపారస్తులు తమ దుకాణాలను మూసివేశారు. ఈ దాడుల్లో శ్రీకాంత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు చేయించుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రబీ సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్ సూచించారు. బుధవారం మండలంలోని బండగానిపల్లి, జీ.చెరువుపల్లి రైతుసేవా కేంద్రాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగులో ఉన్న పసుపు, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఆయా రైతుసేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించి పంటల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్య రక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, వీఏఏ మేడెం వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక కొట్టాలపల్లి సొసైటీ కేంద్రంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని సొసైటీ సీఈవో రేకలగుంట పోలయ్య బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యూరియా 13.5, డీఏపీ 6, ఫాస్పేట్ 7 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్కార్డుతో తీసుకొచ్చి తీసుకెళ్లవచ్చని ఆయన కోరారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నవాబుపేట కాలనీలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ చేపట్టి అనంతరం స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ప్రమీల కుమారి, సిబ్బంది స్థానిక ప్రజలకు ఆరోగ్య విషయాలను, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య మాట్లాడుతూ.. పరిసరాల శుభ్రతవలన వ్యాదులకు దూరంగా ఉండడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మల్లికార్జున, కే.మోహన్ రావు, ఆర్.వసంతరావు, కే.సుమతి, ఫిజికల్ డైరెక్టర్ సుధీర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీదకు జిల్లా అధ్యక్ష పదవిపై గూడా హర్షం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ పార్టీ ప్రతిష్టకు కృషిచేసిన ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బీద రవిచంద్రకు పదవి ఇవ్వడం పట్ల గూడా నర్సారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు అధిష్టానం సముచిత స్థానంకల్పిస్తుంది అన్నదానికి నిదర్శనం అన్నారు.

## తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాళెం మెయిన్ ప్రాథమిక పాఠశాలలో అదనపుతరగతి గదుల నిర్మాణానికి రూ.23 లక్షల నిధులు మంజూరైనట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. పాఠశాలలో తరగతి గదులు పూర్తి శిథిలావస్థకు చేరి కూలేపోయే దశలో ఉండడంతో సమస్యను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఆయన విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మ జూరుకు చర్యలు చేపట్టారన్నారు. మంజూరైన నిధులతో త్వరలో తరగతి గదుల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులను భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తరగతి గదుల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఉద్యోగులకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** సచివాలయం ఉద్యోగులకు యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి అద్వర్యంలో బుధవారం కుటుంభ సర్వే నిర్వహణపై స్త్రీ శక్తీ భవనంలో మండల సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. సర్వే ద్వారా ప్రజలు సమగ్ర అధికారులను సేకరించాడనికి ఉపయోగపడుతుంది. ఆ యొక్క సర్వే గురించి ఉపయోగాలు సచివాలయం స్టాఫ్‌కి తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా సచివాలయం స్టాఫ్ ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంభం వివరాలను ప్రతి కుటుంభం నుండి ఆర్థిక, సామజిక, విద్యా సంభందిత ఉపాది వివరాలను సేకరించి, యూనిఫైడ్ ప్యామిలి సర్వేను పూర్తీ చేయవలసి ఉన్నదని అదేవిధంగా ఈ కుటుంభ సర్వే వలన ప్రజలకు ప్రభుత్వం ద్వారా భవిష్యత్తులో అందజేయు సంక్షేమ కార్యక్రమాలు, లబ్దిదారులను గుర్తించుటకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు. యూనిఫైడ్సర్వేను నిర్వహించు సచివాలయం సిబ్బందికి కుటుంభ వివరాలు అందజేయడంలో ప్రజలు అందరూ సహకరించవలసినదిగా వీజ్ఞప్తి చేశారు. యూనిఫైడ్ ప్యామిలీ సర్వే శిక్షణ కార్యక్రమంలో మండల పరిషత్, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.మోహన్ రావు, జీఎస్‌డబ్ల్యూఎస్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యాద్ కరిముల్లా పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం స్టాఫ్ మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సైదాపురంను నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలి




- గూడూరునైనా జిల్లా చేయాలి : జేఏసీ డిమాండ్
- తిరుపతి వద్దు.. నెల్లూరు ముద్దు అంటూ నిరసన

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలంటూ లేకపోతే గూడూరును జిల్లా చేయాలని సైదాపురం మండలంలోని ప్రజలు నెల్లూరు జిల్లాలో సైదాపురం, రాపూరు, కలువాయి, మండలాల కొనసాగింపుకు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్ష రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు భవన నిర్మాణ కార్మిక సంఘం ఎంఎస్ఎఫ్ సంఘాలు మద్దతును తెలిపాయి. అనంతరం సైదాపురం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలప వద్దంటూ రెండో రోజుకు దీక్షలు చేరుకున్నాయి. ప్రజలు సైదాపురం మండలంను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలంటు జరుగుతున్న దీక్షలకు స్వచ్ఛందంగా మద్దతుగా దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ సందర్భంగా దీక్షకు సంఘీభావం తెలిపిన సంఘాల నేతలు ఎం.అనిల్, ఆత్మకూరు పెంచలయ్యలకు ఆహ్వానించి నల్ల కండువాలను కప్పి దీక్షకు ఆహ్వానించారు. అనంతరం జేఏసీ కన్వీనర్ డీపీ పోలయ్య మాట్లాడుతూ.. సైదాపురం మండలానికి చారిత్రకంగా, పరిపాలనా పరంగా, సామాజికంగా నెల్లూరు జిల్లాతోనే బలమైన అనుబంధం ఉందని, ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి కూటమి ప్రభుత్వం లో విభజన కమిటీ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలను తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని హెచ్చరించారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జేఏసీ సభ్యులు జీవీ రత్నం షఫీలు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా కేంద్రంతోనే ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, రవాణా సౌకర్యాలు అనుకూలంగా ఉన్నాయని, మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో మండల ప్రజల అభిప్రాయాలను కూటమి ప్రభుత్వం గౌరవించి మండలాన్ని నెల్లూరు జిల్లా లోనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్ ఎన్ గంగాధర్,ఎస్ కెషఫీహరన్, పూలే టీచర్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మా రవి,ప్రధాన కార్యదర్శి జివి రత్నం, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కె.చంగల్ రావు, ఏపియుటిఎఫ్ మండల సహాయ అధ్యక్షులు ఎం.యుగంధర్, యూత్ నాయకులు ఎం.పవన్ కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అనిల్, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు ఆత్మకూరు పెంచలయ్య, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి మద్దతు తెలిపారు.

### ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపి

# రైతులు సాగు ఖర్చులు తగ్గించుకోవాలి




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు అధిక రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారిణి సత్యవాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బిరదవోలు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యవాణి మాట్లాడుతూ.. నారుమడి యాజమాన్యం గురించి తెలియజేశారు. యూరియా కోసం రైతులు ఆందోళన అవసరం లేదని, ఈ డిసెంబర్ చివరికి జిల్లాకు మరో 9000 టన్నుల యూరియా వస్తుందన్నారు. వరి పంటకు భీమా ఎకరాకు రూ.42000 ఇన్సూరెన్స్ అందుకు గాను రైతు చెల్లించవలసినది ఒక ఎకరాకు రూ.168 అని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాల కులు శివనాయక్, నర్సోజీరావు, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా కోర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్, సొసైటీ చైర్మన్ తల చీరు మస్తాన్ బాబు, వెన్నపూస వెంకట రమణారెడ్డి, మండల టీడీపీ రైతు అధ్యక్షుడు యెత్తపు వెంకటరెడ్డి, డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ మల్లికార్జున యాదవ్, కె.వెంకటేశ్వర్లు,సూర్య నారాయణ, పెంచలయ్య, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



**రాపూరు, మేజర్‌న్యూస్ :** విద్యా సంవత్సరానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రవేశాల ప్రచారంలో భాగంగా రాపూరు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, ఏపీటీడబ్ల్యూఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణవేణి విద్యార్థులకు తమ కళాశాల గ్రూపులు, వసతులు, సౌకర్యాలు, ఫీజులు గురించి విద్యార్థులకు వివరించి 10వ తరగతి పరీక్షలు చక్కగా వ్రాసి ఉత్తీర్ణులై సీవీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు సాయికిణ్, సుకుమార్, సరిత, గౌస్, కాలేషా, రమాదేవి, కవిత, రామ లింగయ్యలు పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో ఎస్ఐ కాంతి కుమార్ వాహన తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సైదాపురం ఎస్ఐ కాంతి కుమార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో తూర్పు పూండ్ల క్రాస్ రహదారిపై సైదాపురం ఎస్ఐ క్రాంతి కుమార్ రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసు వారికి పట్టుబడితే కోర్టు జరిమానా పదివేల రూపాయలు జరిమానా విధించబడుతుందని దయుంచి ఎవరు కూడా మద్యం సేవించి వాహనం నడపరాదని సైదాపురం ఎస్ఐ కాంత్ కుమార్ తెలుపుతూ, వాహనదారులు మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబసభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తుంచుకోవాలని కోరారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కనపర్చాలి : ఎంపీడీఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల ఆసక్తిని కనపరచాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఎండిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసేందుకు ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడం సమకాలిన సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను కనుగొనడం ప్రదర్శన నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో కాలుష్యం, ఇందన పొదుపు, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయలు, బిందు సేద్యం, వ్యవసాయం తక్కువ ఖర్చుతో కూడిన వ్యవసాయ పరికరాలు సోలార్ ఎనర్జీ తదితర ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో చాకలికొండ కాటేపల్లి వింజమూరు బాలుర బాలికల గుండె మడగల ఊటుకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, ఈవోపీఆర్డి రామారావు, స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు మాలకొండయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలతో రహదారి పనులు పూర్తి

- మాధవయ్యపాలెం పీఆర్ రోడ్డు నుండి పంగిలి వరకు నిర్మాణం పూర్తి
- బ్యాలెన్స్ వర్క్ మరో వారం రోజుల్లో పూర్తి





**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పంగిలి గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మాధవయ్యపాలెం పీఆర్ రోడ్డు నుండి ఎగువ పంగిలి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు పూర్తి కావచ్చాయి. అదేవిధంగా ఎప్పటినుంచో పంగిలి గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారిన రాళ్లవాగు ప్రాంతంలో బ్రిడ్జి పనులు కూడా పూర్తయినాయి. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా 9/1 కిలో మీటర్ల మేర తారురోడ్డు నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం రూ.585లక్షల నిధులు కేటాయించింది. ఈ నేపథ్యంలో పనులు దక్కించుకున్న ఎం/ఎస్ వైఎస్ఆర్ కన్స్ట్రక్షన్ వారు తారు రోడ్డు నిర్మాణంతోపాటు రాళ్లవాగు దగ్గర బ్రిడ్జి పనులు కూడా పూర్తి చేయడం జరిగింది. అయితే మొదటి విడతలో వేసిన తారురోడ్డు నిర్మాణంలో చిన్నచిన్న పొరపాటులు చోటు చేసుకోవడంతోపాటుగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకుతోడు, అధిక సంఖ్యలో ట్రాఫిక్ ఆ మార్గంలో నడిచినందువల్ల తారురోడ్డు నిర్మాణం అక్కడక్కడ దెబ్బతిని గుంతల మయంగా మారింది. ఈ నేపథ్యంలో రోడ్డు నిర్మాణంపై గుత్తేదారులు వెంటనే స్పందించి గత చిన్నచిన్న పొరపాట్లను సరిదిద్దుకొని నాణ్యత ప్రమాణంతో కూడిన తారురోడ్డు పునర్నిర్మాణం పనులు పూర్తి చేయడంతో పాటుగా బ్రిడ్జి కూడా పూర్తి చేశారు. ఇంకా అక్కడక్కడ ఉన్నటువంటి చిన్న చిన్న పనులు, ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు పనులను త్వరితిగతన పూర్తి చేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తీసుకు రావడం జరుగుతుందని వైఎంఆర్ కన్స్ట్రక్షన్ గుత్తేదారులు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాలుగా బ్రిడ్జి లేక వర్షాలు వచ్చినప్పుడు నానా అవస్థలు పడుతున్న పంగిలి గ్రామస్తులకు ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తారురోడ్డు నిర్మాణంతోపాటు బ్రిడ్జి పనులు పూర్తయినప్పటికీ మరో ఐదేళ్లపాటు వైఎంఆర్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ లోనే ఉంటుంది.

# నేడు కౌన్సిల్ సర్వసభ్య అత్యవసర సమావేశం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య అత్యవసర సమావేశాన్ని కార్యాలయంలోని డాక్టర్ అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో గురువారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నారు. నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి తన పదవికి రాజీనామా చేసి, రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కు ఆమె ప్రతినిధి ద్వారా పంపిన సంగతి తెలిసిందే. దీంతో నగరపాలక సంస్థ ఇన్చార్జి మేయర్‌గా డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌ను ప్రభుత్వం నియమించగా, ఆయన ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. నగరపాలక సంస్థలో ఇన్‌చార్జ్ మేయర్, డిప్యూటీ మేయర్‌తో సహా 52మంది కార్పొరేటర్లు ఉన్నారు. అలాగే ఐదు మంది కోఆప్షన్ సభ్యులు ఉన్నారు. ఇన్‌చార్జ్ మేయర్‌తో నగరపాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య అత్యవసర సమావేశం అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మేయర్ పొట్లూరి స్రవంతి రాజీనామా లేఖను ఆమోదించనున్నారు. మొత్తం మీద నగరపాలక సంస్థలో ఇన్చార్జి మేయర్ తెలుగుదేశం పార్టీ ఖాతాలోకి వెళ్ళింది. నగరపాలక సంస్థలో ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ బలంగా ఉండగా, వైఎస్ఆర్సిపి బలహీనంగా మారిందని పలువురు అంటున్నారు.



వైఎస్ఆర్సిపి గతంలో బలంగా ఉండగా అధికార టీడీపీ వల్ల ఆ సభ్యులు కాస్త తెలుగుదేశంలోకి వెళ్లడంతో వైఎస్ఆర్సిపి సభ్యులు తగ్గుముఖం పట్టారు. ఇప్పటివరకు నగరపాలక సంస్థలో నాలుగు బడ్జెట్ పైనసమావేశాలు, ఏడు కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. అధికార టీడీపీ బలంగా ఉండడంతో ఇకనైనా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతాయా, గతంలో మాదిరే మొక్కుబడిగా సమావేశాలు జరుగుతాయా అని పలువురు చర్చించుకుంటున్నారు.

# కాటేపల్లిలో వన్ మంత్ వన్ విలేజ్




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామీణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వన్ విలేజ్ వన్ మంత్ వన్ విజిట్ అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కాటేపల్లి పంచాయతీలోని సచివాలయంలో జరిగిన వన్ విలేజ్ వన్ మంత్ వన్ విజిట్ కార్యక్రమం డిప్యూటీ తహసిల్దార్ ఓబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పూరి విజయలక్ష్మి తెలుగుదేశం పార్టీ, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఈవోపిఆర్డి కొప్పోలు రామారావు హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ ఓబయ్య మాట్లాడుతూ.. వన్ విలేజ్ వన్ మంత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడం, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించదగినవి పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది అన్నారు. ప్రతి నెలలో ఒకరోజు అధికారులందరూ గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వచ్చిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల వివరాలను లబ్ధిదారులకు అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిశుభ్రత హరితాంధ్రప్రదేశ్ కోసం చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పాలనలో పారదర్శకతను పెంచడంతోపాటు ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ సకాలంలో అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని స్వయంగా పర్యవేక్షించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామ సమీపంలోని బోరు వద్ద నుండి నీటి పైప్ లైన్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో నరసింహారెడ్డి, వీఆర్వో రవితేజ, ఏఈఓ మనోహర్ నాయుడు, వి ఏఏశారద, సర్వేయర్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో విజయవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ నిర్వహించనున్న పోలియో దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.శ్రీలక్ష్మి ప్రకటించారు. ఈ మేరకు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధులతో కలిసి కార్యక్రమం గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు వయసు కలిగిన చిన్నారులందరికీ తప్పనిసరిగా ఆరోజు సమీప సచివాలయంలో పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో మహమ్మారిని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో డిఐఓ ఉమామహేశ్వరి, డాక్టర్ జిజియా, డీపీఎంఓ డాక్టర్ సునీల్, డిఎస్ఓ మల్లికార్జునరావు, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ అశోక్‌లు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా షర్మిలమ్మ జన్మదిన వేడుకలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం డైకస్ రోడ్డు వద్ద ఉన్న వియాని హోమ్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అద్భుతంగా పనిచేస్తుందని, ఒక మహిళ నాయకురాలును కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు అప్పజెప్పడం కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల ఉన్న నిబద్ధత, చిత్తశుద్ధి తెలియజేస్తుందని, భగవంతుడు ఆమెకు మంచి ఆరోగ్యం ఆయుషు అనుగ్రహించాలని ప్రార్థనలు జరపడం జరిగిందని తెలియజేశారు. అనంతరం అనాథలైన పిల్లలకు అల్పాహారం,చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాల సుధాకర్, సిటీ ఉపాధ్యక్షులు కె.సంజయ్ కుమార్, మైనార్టీ నాయకులు అల్లావుద్దీన్, హనీఫ్, సేవాదళ్ సుజాత, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక పక్కాగా నిర్వహించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని ఎంపీడీఓ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని దాసరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రెమిడియల్ తరగతులు నిర్వహించి వారి కూడా తోటి విద్యార్థులతో పోటీ పడేలా చూడాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు.

# చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలంలోని బలహీనపడిన చెరువుల మరమ్మత్తులకు సుమారు కోటి రూపాయలు నిధులు మంజూరైనట్లు ఏఈ మహేంద్ర పేర్కొన్నారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఇరిగేషన్ ఏఈతో చెరువు అభివృద్ధి పనులపై చర్చించారు. ఎమ్మెల్యే ఆదేశాలు అనుసరించి నాణ్యత ప్రమాణాలతో చెరువు అభివృద్ధి పనులను జరిగేటట్లు అధికారులు పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఇప్పటికే ప్రారంభమైన నల్లగొండలో బొద్దు వాగు చెరువుకు 495000, తక్కెళ్ళపాడు చెరువుకు నాలుగు 445000, చంద్రపడియ చెరువుకు 475000, శంఖవరం చెరువుకు 450000, బుక్కాపురం కు 495000, మూటచింతల పాలెం రామలింగారెడ్డి చెరువుకు 450000, ఎర్రబల్లి పాలెం చెరువుకు 485000, ఆరివేటి కిష్టిపురం చెరువుకు 485000, మలప రాజు వాగు చెరువుకు 495000, బుక్కాపురం పెద్ద చెరువుకు 490000 నిధులు మంజూరయ్యాయి అన్నారు. మంజూరైన నిధులతో బలహీనంగా ఉన్న చెరువు కట్టలను బలోపేతం చేయడం అలాగే



సప్లై ఛానల్ పంట కాలువలు పూడికతీత, తూములు, అలుగులు మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు, ఈ పనుల వల్ల చెరువు కట్టలు బలపడి నీరు నిల్వ సామర్థ్యం పెరుగుతుందని తద్వారా రైతులకు సాగునీరు అధికంగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు కావున త్వరలో పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# ఘనంగా పెన్షనర్స్ డే



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో బుధవారం జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆత్మకూరు ప్రాంతీయ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి శ్రీరాములు,కె సుధాకరరావుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సమావేశానికి విశిష్ట అతిథిగా స్థానిక ఆర్డీవో బి.పావని విచ్చేసి పెన్షనర్ల సమస్యలు గురించి , పెన్షన్ ప్రాధాన్యత గురించి వివరిస్తూ అందరూ ఆరోగ్యవంతంగా ఉంటూ శేష జీవితంని సామాజిక సేవకు వినియోగించాలని వారికి తమ తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ముఖ్య అతిథులుగా ట్రెజరీ ఎటిఓ మహమ్మద్ గరీబున్ నవాజ్ మరియు ఎస్ టి ఓ షేక్ ఆఫ్రోజ్ హాజరైపెన్షనర్ల సమస్యల సాధనలో ఆలస్యం కాకుండా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియచేస్తూ పెన్షనర్లు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. పెన్షనర్ల పితామహుడు దివంగత డిఎస్ నకరా ఆదర్శ జీవితాన్ని గురించి సత్కలితాలతో కూడిన పెన్షన్ సాధనలో వారి పోరాట పటిమను గురించి పెన్షనర్స్ డే సందర్భంగా భవిష్యత్‌లో మనం సమస్యల సాధనలో రాష్ట్ర,జిల్లా నాయకత్వం చెప్పిన విధంగా ఉద్యమాలలో పాల్గొంటూ సంఘంబలోపేతానికిక్రుషి చేయాలని అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి సుధాకరరావు, ముఖ్య సలహాదారుడు శ్రీరామ్ మూర్తి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఏఎస్ పేట అనంతసాగరం బాధ్యులు తమ సందేశాలు ఇచ్చారు ఈ సందర్భంగా 70 సంవత్సరాల వయసు దాటిన సీనియర్ ఉద్యోగులు 10 మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వేము పెంచలయ్య, కృష్ణప్రసాద్, సాధిఖ్ హుస్సేన్, బడుగు శ్రీనివాసులు, మోడీ శ్రీరాములు, అన్నం నారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పేరు మార్చి రాంజీ చట్టం తేవడంపై నిరసన





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** పార్లమెంటులోమహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పేరు మార్చి రాంజీ చట్టం తేవడాన్ని నిరసిస్తూ నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టే పాలెం, పాత వెల్లంటి, దొంతాలి గ్రామాలలో రాంజీ చట్టం కాపీలను దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాల నాగయ్యలు మాట్లాడుతూ.. ఇప్పటికే ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకానికి నిధులు తగ్గించి వేస్తూ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్రలో భాగంగానే జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి రాం జీ చట్టం తెచ్చారని, దానితోపాటు కేంద్రం నిధులు తగ్గించి 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం కేటాయింపులు చేయాలని చెప్పడం పథకాన్ని ఎత్తివేసే దాంట్లో భాగంగానే ఇలా చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని, వ్యవసాయ కార్మిక సంఘం ప్రజలను చైతన్యపరిచి కొత్త రాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్ని కొనసాగించేంత వరకు పోరాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు ఎడవల్లి రమణయ్య వీ వెంకటరమణయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ముత్యాల ఆదెయ్య, వెంకయ్య, కే రమణయ్య వి.ఆనందు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరులో ప్రజల సమస్యల పరిష్కార వేదిక

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** ఏమండలంలోని ఊటుకూరు పంచాయతీ పరిధిలో వన్ మంత్.. వన్ ఫోర్ విలేజ్ విజిట్ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో అధికారులు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మండల తహసిల్దార్ సుభద్ర సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలే కాకుండా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై కూడా ప్రజలు మండల తహసిల్దార్‌కు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సుభద్ర, ఆర్ఐ ప్రదీప్ కుమార్, వీఆర్వో శారద, మండల సిబ్బంది. గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.




## హెడ్ రెగ్యులేటర్‌ను పరిశీలన



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూర్ మండలంలోని ప్రముఖ జలాశయమైన కండలేరు డ్యాం హెడ్ రెగ్యులేటర్‌ను క్వాలిటీ కంట్రోల్ సూపరింటెండింగ్ ఇంజనీర్స్ ఓ.శారద, జి.సుబ్రహ్మణ్యేశ్వర్ రావు తదితరులు సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ మేరకు బుధవారం సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ అధికారుల బృందంతో కలిసి కండలేరు రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్ ను పరిశీలించారు. తెలుగు గంగ అధికారుల బృందం వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గజేంద్ర రెడ్డి డిఈఈలు, ఏఈఈలు ఉన్నారు.

## అకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయిలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఈవో-1 టీ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఇటీవల పాఠశాలల స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అక్కడ ప్రతిభ చూపిన వారిని మండలస్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను న్యాయనిర్ణేతలు పరిశీలించడం జరిగిందన్నారు. ఇక్కడ ఎంపికైన ప్రదర్శనలు ఈనెల 20న జిల్లాస్థాయిలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గుంటుపల్లి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

● సమగ్ర శిక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని రాష్ట్ర సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన మండల విద్యాశాఖ అధికారులు మధుసూదన్, హేమ సుందర్ లతో కలిసి ముత్తుకూరు, బ్రహ్మదేవి జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు గురుకులం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అనేక అంశాల పైన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సుజాత, తాసిల్దార్ స్వప్న తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక ఆర్టీసీ డిపోలో ఏడీసీగా విధులు నిర్వహిస్తున్న జోనల్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ సలాం టీఐ3గా, ఎలాగా విధులు నిర్వహిస్తున్న సుర్తినేని రమణయ్యకు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పదోన్నతులు పొందారు. ఈ మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపింది.

## నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం నియోజకవర్గంలోని ఆ కొన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మురళి సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్చార్జి అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారిణి షాజియా బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల ఏఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆమె కోరారు.

# శ్రద్ధాశక్తులతో చదివి ఉజ్వల భవిష్యత్తు పొందాలి : నిత్యాన్నదాత కంచి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు శ్రద్ధాశక్తులతో చదివి ఉజ్వల భవిష్యత్తు పొందాలని నిత్యాన్నదాత,శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఆత్మకూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటివేషన్ క్లాస్ కార్యక్రమంలో వక్తలు వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని పిల్లలకు అందించి జరగబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులకు అందించి అలాగే విద్యార్థులకు, కరస్పాండెంట్స్‌కు రుచికరమైన పౌష్టికాహారాన్ని నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి అందించారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలను ఏకం చేసే విధంగా నిర్వహించిన కంచి పరమేశ్వర రెడ్డిని అపస్మా ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ గజమాల శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఆత్మకూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘునాథ స్వామి కళ్యాణ మండపంలో శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అపస్మ ప్రైవేట్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ క్లాస్ కార్యక్రమానికి ఆత్మకూరు మండలంలోని 14 ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 558 మంది విద్యార్థులు హాజరయ్యారు. స్వాగత గీతంతో సభను ప్రారంభానికి ముందుగా కంచి పరమేశ్వరరెడ్డి వారి ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్, అక్కడికి వచ్చిన అతిథులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేయడం జరిగింది. సభా కార్యక్రమాన్ని ప్రారంభించి వక్తలు సీనియర్ మోటివేటర్ విశ్రాంత ఉపాధ్యాయులు వెలిశెట్టి నారాయణరావు, కెవి శేషారెడ్డి, కొల్ల వెంకటేశ్వర్లు నాయుడు, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్స్ విద్యార్థులను ఉద్దేశించి రేపు జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భవిష్యత్తు వ్యూహరచన ఏ విధంగా చేయాలి. క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం గురించి ఎందరో రియల్ హీరోల విజయ గాథల ద్వారా ప్రేరణాత్మక సందేశాలను పిల్లల మనసు లోతుల్లోకి చొచ్చుకుని వెళ్లేటట్లు వారి యొక్క జీవితాలను ఆధారంగా వివరించారు. ముఖ్యంగా ఈ వేదికపై ఉన్నటువంటి ఆత్మకూరు నిత్యాన్నదాతగా పిలవబడే కంచి పరమేశ్వర రెడ్డి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఒక్కొక్క మెట్టు ఎక్కి ఈనాడు ఆత్మకూరు గవర్న మెంట్ హాస్పిటల్లో మూడు సంవత్సరాల నుంచి నిత్య అన్న ప్రసాద కార్య క్రమం అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్విరామంగా విజయవంతంగా ఏ విషయంలో రాజీ పడకుండా ఎక్కడ లోటు లేకుండా వారి యొక్క సేవా కార్యక్రమాల ద్వారా ఎందరో కుటుంబాలను వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. వారిని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. వేదికను అలంకరించిన పెద్దలకు అపస్మా కరస్పాండెంట్స్‌కు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసి విద్యార్థులకు అభినందనలు ఆశీస్సులు తెలియజేసి విద్యార్థులను ఉద్దేశించి ఇది మీ జీవితంలో మొదటి పెద్ద మెట్టు మీ భవిష్యత్తుకు పునాదులు పడే సంవత్సరం పుస్తక గానంతో పాటు జీవితాన్ని ఎలా జీవించాలి. ఎలా కష్ట పడాలి ఎలా ఎదగాలి అనేవి ప్రతి విద్యార్థి తప్పక నేర్చుకోవాలని సూచించారు. విజయం అంటే 95శాతం మార్కులు కాదు మీ సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం ముందుకు నడిపేవి మీ క్రమశిక్షణ మీ ఆత్మవిశ్వాసం మీ పట్టుదల మాత్రమే ప్రతి విద్యార్థి కూడా ఒక పెద్ద కలకనండని, ఎందుకంటే కల పెద్దగా



ఉండేవారికి ప్రపంచం కూడా చిన్నదన్నారు. నేను చేయగలను ఎందుకంటే నేను ప్రయత్ని స్తున్నాను మళ్ళీ విజయం మనస్సును చేయించడంలో ఉంటుంది మీ తండ్రి చిందించే చెమటలో మీ తల్లి దాచుకున్న ఆశల్లో నీ భవిష్యత్తు ఉంది. విద్యార్థులు చేత ప్రమాణం కష్ట పడతాను సమయాన్ని వృధా చేయను భయాన్ని గెలుస్తాను తల్లిదండ్రుల, గురువుల తల ఎత్తుకునేలా బతుకుతానని చెప్పించారు. చివరిగా వారి జీవితంలో ఎదుర్కొన్న అనేక ఒడిదుడుకుల నుంచి వారు సాధించిన లక్ష్యాలను గుర్తు చేసుకొని ప్రస్తుతం సమాజానికి ఏ విధంగా ఉపయోగ పడుతున్నాను వివరించారు. జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి మీ కుటుంబ సభ్యులకు మీ యొక్క గురువులకు మంచి పేరు తీసుకు వస్తారని ఆశీర్వాదాలు అందజేశారు.ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డిని నియోజకవర్గంలోని 14 ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ గజమాల శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు, పాఠశాలల కరస్పాండెంట్స్‌కు, అతిథులకు 550 మందికి పౌష్టికాహారాన్ని నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి అందించారు.

### ప్రధాని మోదీకి పథకాల పేర్లు మార్చే దానిపై ఉన్న శ్రద్ధ..

## దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే విషయంలో చిత్తశుద్ధి లేదు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారత పార్లమెంట్లో గత మూడు రోజుల క్రితం జరిగిన సమావేశాల్లో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వికసిక్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ అనే పేరు పెట్టడం జరిగిందని ఇది సామాన్య ప్రజలకు నోరు తిరిగే పరిస్థితి లేదని ప్రధాని మోడీకి పథకాల పేర్లు మార్చే దానిలో ఉన్న ఉత్సాహం దేశాన్ని అభివృద్ధి పథంలో లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.లీలామోహన్ నంది పోగు రమణయ్య నేడొక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2005వ సంవత్సరంలో కమ్యూనిస్టుల పోరాటంతో వచ్చిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి మహాత్ముడుకే అవమానాన్ని తేవడం హాస్యాస్పదమని ఆర్ఎస్ఎస్ శిష్యుడు గాడ్సే కాబట్టే మహాత్ముడు పేరుని వారు సహించలేకపోయారని అదేవిధంగా గతంలో రాజ్ భవన్‌గా ఉన్న పేరును లోక్భవన్‌గా మార్చారని పథకాల పేర్లు మార్చి ఆ పథకాల వల్ల పేద ప్రజలకు జరుగుతున్న సౌకర్యాలను విచ్ఛిన్నం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఇది ఎంతవరకు సబబు కాదని ఉపాధి హామీ పథకంలో పని దినాలు పెంచుతామని ప్రగల్బాలు పలుకుతున్నారే తప్ప దానికి సంబంధించిన బడ్జెట్ ఎంత కేటాయించారు. ఇప్పటి వరకు చెప్పలేదని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌కి 340 కోట్లు పాత బకాయిలు రావాల్సి ఉందని ఉపాధి హామీ పథకం సరిగా అమలు కాకపోవడం వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద ప్రజలు వలసల బాట పడుతున్నారని ఇప్పటికైనా నరేంద్ర మోడీ పథకాల పేర్లు మార్చడం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దాంతో పాటుగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అనే పేరును యధావిదిగా కొనసాగించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మేకపాటి శాంత కుమారికి చైర్మన్ పదవి రావడం పట్ల జూపల్లి హర్షం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి శాంత కుమారికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి రావడం పట్ల వింజమూరు సొసైటీ మాజీ చైర్మన్ జూపల్లి రాజారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంత కుమారి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజల మన్ననలు పొందాలని కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీకి ఆ దంపతులు చేసిన సేవలను గుర్తించి అధిష్టానం వారికి సముచిత స్థానం కల్పించడం సంతోష దాయ కమన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కష్టపడిన కార్యకర్తకు నేతలకు తగిన గుర్తింపు ఉంటుందనే దానికి ఈ పదవి ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై అధికారులకు శిక్షణ



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) పై పంచాయతీ కార్యదర్శులకు సచివాలయ సంక్షేమ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడివో కెవెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. ఈ కుటుంబ సర్వే ద్వారా సమగ్ర వివరాలు రాబట్టుకునే క్రమంలో ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు వీలవుతుందన్నారు ఇక్కడ శిక్షణ విషయాలను సచివాలయ సిబ్బందికి వివరించి గురువారం నుంచి సర్వే ప్రక్రియ ప్రారంభించాలన్నారు జనవరి 12 నాటికి పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే విషయమై గుంటూరులో ప్రత్యేక శిక్షణ పొందిన వెల్ఫేర్ అసిస్టెంట్ సుధీర్ సర్వే టీం నిర్వహించాల్సిన విధి విధానాలను ప్రయోగాత్మకంగా వివరించారు ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు సరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమం

### ▸ నెల్లూరు రూరల్ మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూపరమైన సమస్యలతో పాటు ఇతర శాఖల సమస్యలను పరిష్కారం చేసే దిశగా శాశ్వత పరిష్కారం కొరకు ఒక నెల.. ఒక గ్రామం.. నాలుగు సార్లు సందర్శన అనే కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్ల గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల తాసిల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలం లోని ఆమంచర్ల గ్రామంలో బుధవారం నాడు రైతుల నుండి రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరిగింది. అలాగే ఈ నెల 23, 29 తేదీల్లో అధికారుల బృందం శాఖల వారీగా గ్రామానికి వచ్చి సమస్యల పైన ప్రజల నుంచి, రైతుల ద్వారా సమస్యల పైన దరఖాస్తు స్వీకరించి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపిస్తామని తాసిల్దారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల స్థాయి రెవెన్యూ అధికారులు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వంద రోజుల ప్రణాళిక పక్కాగా నిర్వహించాలి : తహసిల్దార్

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులు ఉత్తమ పలితాల సాధనకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని తహసిల్దార్ రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని జడ్‌పి ఉన్నత పాఠశాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రెమిడియల్ తరగతులు నిర్వహించి వారు కూడా తోటి విద్యార్థులతో పోటీ పడేలా చూడాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రుక్మిణి పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి : ఇన్‌చార్జ్ కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయం కార్యదర్శులు అందరికీ మాస్టర్ ట్రైనర్స్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా కళాక్షేత్రంలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బుధవారం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం అంశంపై రెండు విడతల్లో శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న ఇన్‌చార్జ్ కమిషనర్ ఎం.శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క వార్డు సచివాలయ కార్యదర్శి తమ పరిధిలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం సర్వేను చేపట్టాలని సూచించారు. అందులో భాగంగా డోర్ టు డోర్ తిరిగి ప్రతి ఇంటి నుంచి ఆయా సభ్యుల పూర్తి సామాజిక, ఆర్థిక పరిస్థితి, కులము, ఇతర వివరాలను సర్వే చేసి పరిపూర్ణ నివేదికను అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందజేయడానికి ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం నిర్దేశించబడిందని కమిషనర్ వివరించారు. శిక్షణ ద్వారా పూర్తిస్థాయిలో సర్వే నిర్వహణపై అవగాహన పెంచుకొని ఇంటింటి సర్వే కార్యక్రమంలో



ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఇన్‌చార్జ్ కమిషనర్ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ సూపరింటెండెంట్లు నరేంద్ర, నాగేశ్వరరావు, మాస్టర్ ట్రైనర్స్, వార్డు సచివాలయ అన్ని విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మండల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కేరళ సాంప్రదాయ పద్ధతిలో మండల పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణాన్ని రంగురంగుల పుష్పాలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కేరళ నుంచి విచ్చేసిన అర్చక తంత్రులు శాస్త్రోక్తంగా ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారికి వివిధ రకాల సేవలందించారు. వేకువజామున నిర్మాల్య దర్శనం, పాలాభిషేకం, మహాగణపతి హోమంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉషః పూజ, కలశపూజ, నవకాభిషేకం, ఉచ్ఛ పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.ఆలయ ప్రాంగణంలో శ్రీ వేలి ఉత్సవం కనులపండువగా సాగింది. స్వామి వారికి నిర్వహించిన మహా పుష్పాభిషేకం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పులంగి సేవ దర్శనం, మహాదీపారాధన, భగవతి సేవ, పడి కర్పూర దీపం, హరిహరాసనం సేవతో పూజలు ముగిశాయి. ఈ విశేష పూజలకు, అన్నదాన కార్యక్రమానికి పలువురు దాతలు ఉభయకర్తలుగా వ్యవహరించారు. మండల పూజలకు బండి రాజారామ్మోహన్ రెడ్డి, మంజువాణి దంపతులు. అన్నదానంకు యకసిరి నాగశేఖర్, ఇందిరమ్మ, ఫణిరాజు, దేవసేన, మధుసూదన్ రాజు, రమాదేవి, రాంబాబు, సుప్రజ, ఘట్టమనేని వెంకటరమణ, లక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలు క్రమశిక్షణతో జరిగాయి. ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు కత్తి మోహన్‌రావు, కేజీ శంకరన్, బొగ్గల మురళీమోహన్ రెడ్డి, పావలా ప్రసాద్, అశోక్ చంద్ర, పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం మండల స్థాయిలో విద్యా వైజ్ఞానిక సదస్సు ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 4ఉన్నత పాఠశాలలు కోడూరు బాలికల గురుకుల కళాశాల బాలికలు మండల పరిషత్ ఉన్నత మోడల్ పాఠశాలల విద్యార్థులు సాంకేతిక ప్రదర్శనలు ప్రయోగాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగామండల విద్యాశాఖ-2 అధికారి జయరామ నాయుడు పాత్రికేయులతో మాట్లాడారు. విద్య వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థులలో సృజనాత్మక శక్తి సాంకేతిక నైపుణ్యం కొత్త కొత్త ప్రయోగాలు చేయాలన్న దృఢ ఆలోచన అనేక మైన విజ్ఞానం సమకూరుతుందన్నారు మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణులలో ఎంపికైన వారిని జిల్లాస్థాయి ప్రదర్శనలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ విద్యా వైజ్ఞానిక సదస్సులో సహకరించిన ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సదస్సులో సైన్స్ ఉపాధ్యాయులుయు శ్రీనివాసరావు ఎం మురళి



సిహెచ్‌వి సుబ్బారెడ్డి చిన్న చెరుకూరుకు చెందిన వి.సుధాకర్ రావు ఆయా పాఠశాలల నుంచి వచ్చిన బాల బాలికలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు మండల స్థాయి నుంచి ఎంపికైన ప్రథమ ద్వితీయ తృతీయ శ్రేణులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అమరావతిలోని సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలతో పాటు అనేక అంశాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. గురువారం కూడా ఈ సమావేశం జరగనుంది. శుక్రవారం కలెక్టర్ నెల్లూరు జిల్లాకు చేరుకుంటారు.

## మూలస్థానేశ్వరుని సన్నిధి లో ప్రదోషకాల పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు త్రయోదశి సందర్భముగా బుధవారం శ్రీ నందీశ్వరునికి, శ్రీ స్వామి వార్లకు విశేషముగా అభిషేకములు జరిగినవి.అనంతరం చిన్న వెండి నంది వాహనము పైన శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపు అత్యంత వైభవముగా నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లు, శ్రీ నందీశ్వరుని దర్శనార్థం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.పై కార్యక్రమములు సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## వైయస్ జగన్ సీఎం కావాలంటూ పూజలు

● నియోజకవర్గ వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాముల శ్రీనివాసులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలంటూ శబరిమలై యాత్రలో మణికంఠ స్వామి సన్నిధానం వద్ద పూజా కార్యక్రమాలు చేశామని ఆ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పాముల శ్రీనివాసులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో అన్ని శాసనసభ స్థానాల్లో విజయం సాధించాలని బండ్లపాలెం యూత్, దమ్మాయిపాలెం యూత్ అయ్యప్ప దీక్షలో స్వామిని వేడుకున్నామని ఆయన తెలిపారు. 20 మంది అయ్యప్ప భక్తుల బృందం ఈ కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు బండ్ల పెంచలయ్య( వల్లూరు గ్రామ సచివాలయం మాజీ కన్వీనర్) అన్నపల్లి వాసు, బండ్ల వెంకయ్య, ఈదురు వినయ్, పోలూరు అజయ్, నర్రా ఏడుకొండలు, కోవూరు రవి, తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాస రెండవ రోజు కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ధను ర్మాసాన్ని పురస్కరించుకొని తిరుమల నగర్‌లో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రెండవరోజు కార్య క్రమంకు ఉభయ దాతలుగా పలు కూరు వెంకయ్య ధర్మపత్ని రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా కార్యక్ర మాలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చారి ఆధ్వర్యంలో ఉభయకర్తలు స్వామి వారి పూజా సామాగ్రితో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమంలో జరిపించారు. అలాగే స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయకర్తలు స్వామి వారి పూజా సామాగ్రితో ముమ్మారు ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా తిరుమల చారి మాస ప్రత్యేకతను విశిష్టతను తెలియజేశారు ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి దంపతులు తదితరులు ఉన్నారు.

## సుందరేశ్వరుని సన్నిధిలో ప్రదోష పూజ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దుర్గామిట్టలో నున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ఉప ఆలయం అయిన శ్రీ మీనాక్షి సమేత శ్రీసుందరేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రావణమాసంలో త్రయోదశి సందర్భంగా బుధవారం ప్రదోష కాల పూజ, శ్రీ సుందరేశ్వర స్వామి వారికి, నందీశ్వరునికి అభిషేకాలు వేదపండితులు, అర్చకులచే అత్యంత వైభవంగా జరిగాయి. పై కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి అభిషేకాలను తిలకించడం జరిగింది. పై కార్యక్రమాలన్నీ ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి.